క్లుప్తంగా

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

ఉప్పునుంతల: ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఏఓ కొ్ట్ర రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఈఓకు ఆధార్, పట్టాదారుపుస్తకం, ఫోన్ నంబర్ ఇచ్చి వద్ద రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల, జూపల్లి, చంద్రాయన్‌పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును ఆయా గ్రామాల ఏఈఓలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేందుకు ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుందని ఏఓ తనూజరాజ్ పేర్కొన్నారు. ఏఈఓలు వంశీ, సుష్మ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మన్ననూర్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరవుతాయని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అమ్రాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్రాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 40 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. పేదలు అన్యాయం చేసేవిధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. నాయకులు మల్లికార్జున్, నిరంజన్, కృష్ణయ్య, మనోహర్, తుర్కపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

పెద్దకొత్తపల్లి: మండంలో ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ ఇస్మాయిల్ ఇటీవల మృతిచెందాడు. తెలంగాణ మీడియా అకాడమీ నుంచి రూ.లక్ష మంజూరు కావడంతో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో జర్నలిస్ట్ భార్య షాహీన్‌కు అందజేశారు. అదే విధంగా ప్రతినెల రూ.3వేల పింఛన్‌తో పాటు ప్రతినెల రూ.2 వేల నిధి నుంచి మంజూరయ్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గుంధ్రాతి మధుసూదన్‌గౌడ్, జిల్లా కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, కొల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా పూజలు



మన్ననూర్: పదర మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో భారత్ ఆపరేషన్ సిందూర్ దేశం కోసం ధైర్యవంతులుగా పోరాడుతున్న భారత సైన్యంతో మేము సైతం మద్దతు తెలుపుతున్నామని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ రాములు సమక్షంలో అభిషేకం చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో అందరు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయం ఈఓ నర్సింహ, రంగాచారి, అర్చకులు వీరయ్య శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం

కల్వకుర్తి రూరల్: నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంగంపల్లిలో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన కుడుముల శ్రీకాంత్ రెడ్డి, లంకాల ప్రశాంత్ రెడ్డిలు రూ.1.50 లక్షల వ్యయంతో 13 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ సత్యం, మాజీ ఉపసర్పంచ్ రామస్వామి, కిరణ్, జహంగీర్, రాజు, కిషోర్ రెడ్డి, రామోజీ పాల్గొన్నారు.

తరుగు పేరుతో దోపిడీ

బల్మూర్: వరి కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తీసుకొచ్చి 15 రోజులు కావొస్తున్న తూకం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం శంకర్‌నాయక్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లాల్‌అహ్మద్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడిలో మెరుగైన విద్య



నాగర్‌కర్నూల్ మండలం వనపట్లలో బడిబాటలో పాల్గొన్న ఎంఈఓ భాస్కర్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం ముందస్తు బడిబాట నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి చదువు ప్రాధాన్యాన్ని వివరిస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు.

■ నాగర్‌కర్నూల్ మండలంలోని వనపట్లలో నిర్వహించిన బడిబాట నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బడీడు పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

■ ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈఓ ఝాన్సీరాణి అన్నారు. చారకొండ: మండలంలోని జూపల్లిలో పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. హెచ్ఎం అంజయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, తదితరులు ఉన్నారు.

■ బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని జీహెచ్ఎం జ్యోతిరాణి చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. లింగాల మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇందిర, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

■ వెల్దండ మండలంలోని కొట్రలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింట తిరుగుతూ ప్రచారం చేశారు. పాఠశాల చైర్మన్ సోని, హెచ్ఎం ప్రేమకుమారి, ఉపాధ్యాయులు రామారావు, తావుర్యా, చెన్నకేశవులు, జాంగీర్, సరిత, ప్రభావతి, రఘునందన్ ఉన్నారు.

■ పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధన ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ఉప్పునుంతల మండల కేంద్రంలో స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాసులు, వెంకటేష్, చందన, సంగీత, నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాసులు, లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.



చారకొండలో బడిబాటలో ఉపాధ్యాయులు



లింగాల మండలం అంబట్‌పల్లిలో



పెద్దకొత్తపల్లిలో..

వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీలో పాల్గొన్న పోలీస్ అధికారులు

వెల్దండ: మండలంలోని కొట్ర చౌరస్తా హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు, వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా మండలాల ఎస్ఐలు, 50 మంది పోలీసుల సిబ్బందితో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుతున్నవారిని, లైసెన్సులు లేని వాహనాలు 8, ఇన్సూరెన్స్ లేని వాహనాలు 17, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు 13, మొత్తం 40వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనాలు 27, కార్లు 11, ఇతర వాహనాలు 2 ఉన్నట్లు ఎస్ఐ కురుమూర్తి పేర్కొన్నారు. అనంతరం పట్టుబడిని వారిని కల్వకుర్తి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. వంగూరు, చారకొండ, కల్వకుర్తి, ఊర్కొండ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అక్షరాస్యతకు కృషి



తెలకపల్లిలో అవగాహన కల్పిస్తున్న శోభారాణి

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం సీసీలు, మహిళ సంఘం సభ్యులతో బాలికల విద్య జిల్లా కో ఆర్డినేటర్ శోభారాణి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అక్షరాస్యత పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, పలువురు, ఉపాధ్యాయులు, సీసీలు, మహిళా ప్రతినిధులు, వీఓఏలు పాల్గొన్నారు.

చారకొండ: మహిళల అక్షరాస్యత పెంపునకు కృషి చేస్తానని ఎంఈఓ ఝాన్సీరాణి అన్నారు. యూఎల్ఎల్ఎస్ ద్వార, టాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో అక్షరాస్యతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మహిళలు మధ్యలో చదువును మానేస్తే ఓపెన్ స్కూల్ ద్వారా 10 తరగతి పూర్తి చేయొచ్చని వివరించారు. మహిళ సంఘాల గ్రుపు సభ్యులు అక్షరాస్యతను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఏపీఎం రాములు, నాయకులు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు, ఎరువుల విక్రయించొద్దు



రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ కృష్ణయ్య

అచ్చంపేట రూరల్: నాసిరకం విత్తనాలు, ఎరువుల విక్రయించొద్దని మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల నిల్వ వివరాల రికార్డులను పరిశీలించారు. డీలర్లు తమ వద్ద ఉన్న స్టాక్ వివరాలను స్టాక్ బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉంచాలన్నారు. చట్టబద్ధంగా లైసెన్సులు కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు ఉన్నారు.

ఆకస్మిక తనిఖీ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాలలో రికార్డులను పరిశీలించారు. డీలర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

కబ్జా చేశారని కంపెనీ ఎదుట రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

వెల్దండ: మండలంలోని రాచూర్‌లో అజూర్ సోలార్ పవర్‌ప్లాంట్ యాజమాన్యం రైతుల భూమిని కబ్జా చేశారని కంపెనీ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 238, 239లో ఇర్లపల్లి మల్లమ్మ పేరున ఉన్న 3.30 ఎకరాల భూమిని కంపెనీ వారు కబ్జా చేసి సోలార్ పవర్‌ప్లాంట్ పలకలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఏడేళ్లుగా కబ్జాచేయడంతో కోర్టు కేసు వేసినట్లు తెలిపారు. వెంటనే కబ్జా చేసిన వ్యవసాయ భూమిని తిరిగి కంపెనీ అందించాలన్నారు. భూమి ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. వెంటనే అక్కడి సిబ్బంది మాట్లాడుతూ కంపెనీ యజమాని లేరని, ఏమైన ఉంటే కంపెనీతో మాట్లాడాలని వివరించారు. స్థానిక నాయకులు కల్పించుకొని తమకు న్యాయం చేసే విధంగా చూస్తామని చెప్పడంతో వారు శాంతించారు. గ్రామానికి చెందిన కొంత మంది నాయకులు వారిని మోసం చేశారన్నారు. నిజమైన రైతులకు న్యాయం చేయాలన్నారు. అజూర్ సోలార్ పవర్ కంపెనీ వారు సకాలంలో స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గండికోట రాజు, నాయకులు పాల్గొన్నారు.

జడ్జికి ఘన సన్మానం

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా నియామకం అయిన యం. అపర్ణను కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, జడ్జి ఉపనిషధ్వని, న్యాయవాదులు శ్రీనివాసరావు, ఉపేందర్, భాస్కర్ రెడ్డి, వసంతరెడ్డి, మధుసూదన్ రావు, శివారెడ్డి, చిన్న కురుమయ్య, మనోహర్, నిరంజన్, బాలస్వామి, మోహన్ లాల్, కురుమూర్తి, రాఘవేంద్ర, రామలక్ష్మమ్మ, రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల బైక్ ర్యాలీ

కొల్లాపూర్: పట్టణంలో సీపీఎం నాయకులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎనిమిది దశాబ్దాల ఫాసిజంపై సోవియట్ యూనియన్ సాధించిన విజయాన్ని గుర్తు చేసుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడారు. ఫాసిజం విధానాల వల్ల ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. సోషలిజమే అన్నింటికీ పరిష్కార మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు సలీం, కృష్ణ, రాజు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరాస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సీపీఎం నాయకులు కృష్ణయ్య, దేవరాజు, నర్సింహ, కృష్ణ, రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనర్సింహ స్వామి ఉత్సవాలు

వంగూరు: మండల కేంద్రంలో కొలువుదీరిన లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు స్వామివారికి అభిషేకం, విష్ణు సహస్ర పారాయణం, రాత్రి 8 గంటలకు లక్ష్మీ నర్సింహస్వామికి నదీజలాలలో అభిషేకం, ఆదివారం స్వామివారికి అభిషేకం, మంత్ర పుష్ప తీర్థప్రసాదం, రాత్రికి భజన కార్యక్రమం, 12వ తేదీ సోమవారం 11.30 గంటలకు లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త రాజన్నస్వామి తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

వంగూరు: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు పండిత్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో అంతర్గత సమస్యల కారణంగా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా, టెలికాం బోర్డు సభ్యుడిగా కొనసాగుతానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

తెలకపల్లి: బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ చీఫ్ లీగల్ కౌన్సిల్ శ్రీరాం ఆర్యా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో చైల్డ్ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఉచిత న్యాయ సలహా కోసం 15100 ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్ శ్యామ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన



కల్వకుర్తిలో ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

కల్వకుర్తి రూరల్: 'సాక్షి' దినపత్రిక ఎడిటర్ ధనంజయ రెడ్డి ఇంట్లో ఏపీలో పోలీసులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్డీఓ శ్రీను నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీధర్, రవి, నాగేష్, సమద్, ప్రసాద్, రాజు, సిరాజ్, జాహిద్, బాలు, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఎడిటర్ ధనంజయ రెడ్డి ఇంటిలో సోదాలు చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం ఐజేయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు జర్నలిస్టులు వినతిపత్రం ఇచ్చారు. వెంకట్‌రెడ్డి, ఖాదర్‌పాషా, దర్బార్, అర్జున్, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ దండునర్సింహ, తగిలి బాలస్వామి పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్: దేశ వ్యాప్తంగా ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మె విజయవంతం కోసం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులతో కలిసి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వద్ద సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాజు, యాదయ్య, రాజు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం

అచ్చంపేట రూరల్: కార్మికుల హక్కులను కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్మికులు అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాములు, సాయిలు, గంగయ్య, సైదులు, వెంకటయ్య, బాలమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్వ్యూలు



చారకొండ: రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం మూడో రోజు కొనసాగాయి. మండలంలోని 850 మంది దరఖాస్తులు చేసుకోగా ఇంటర్వ్యూకు 242 మంది హాజరైనట్లు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, బ్యాంకు మేనేజర్లు, నర్సింహ, శివప్రసాద్, ఏపీఎం రాములు, అధికారులు తదితరులు ఉన్నారు.

ముగిసిన ఇంటర్వ్యూలు..

తాడూరు: రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన ఇంటర్వ్యూలు ముగిసినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను తాడూరు, అవంచ తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నాగర్‌కర్నూల్ ఎస్‌బీఐ పరిధిలోని గ్రామాలకు సంబంధించి 1653 దరఖాస్తుల వచ్చాయని 873 మంది హాజరైనట్లు, 4 రోజుల పాటు ఇంటర్వ్యూలు నిర్వహించామని తెలిపారు. ఎంపీడీఓ నర్సింహులు బ్యాంకు అధికారులు, కార్యదర్శులు ఉన్నారు.

ఎమ్మెల్సీకి వినతి



నాగర్‌కర్నూల్ రూరల్: పట్టణంలోని 17వ వార్డు బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డికి బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ కార్యదర్శి మధు విన్నవించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, రమేష్, నిరంజన్, భరత్, నరసింహ పాల్గొన్నారు.

వైభవంగా వట్టెం వెంకన్న పరిణయోత్సవం



బిజినేపల్లి: మండలంలోని వట్టెం అలివేలు మంగ, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్ల పరిణయోత్సవం శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వట్టెం కొండపై వేంకటేశ్వరస్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని ఆలయ అర్చక బృందం వేదమంత్రోచ్చరణలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. దాతలు, అర్చక బృందం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలు ప్రారంభం

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాత్రి 8.30 గంటలకు స్వామివారికి వేదపండితులతో ప్రత్యేక పూజల కార్యక్రమాలు చేపట్టారు. మేదినిపూజ, విశ్వక్సేన ఆరాధన రక్షాబంధనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి, శశికళ, యాదగిరి, సుభాచార్యులు, నరహరి, పండుతులు రావిచెడు శేఖర్‌శర్మ, రావిచెడు గోపిశర్మ తితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాలా, తాండ్ర గ్రామాల్లో వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. కరాటే, డాన్స్, రింగ్‌బాల్ తో పాటు వివిధ ఆటలలో శిక్షణ ఇస్తున్నారు. గణితంలో మెళకువలను నేర్పిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తెలిపారు.

పనులు పూర్తి చేయాలి

కల్వకుర్తి రూరల్: మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా 29వ ప్యాకేజ్ ప్రధాన కాలువపై ఉన్న పిల్లా కాలువల పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని శుక్రవారం హైదరాబాద్‌లో ఎత్తిపోతల పథకం చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ రెడ్డిని రైతు సంఘం నాయకుడు బండేలా రామచంద్రారెడ్డి కలిసి విన్నవించారు. భూసేకరణ డబ్బులను రైతులకు చెల్లించాలని కోరారు. డిస్ట్రిబ్యూటర్ కాలువలను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏకలవ్య పాఠశాలల్లో ముగిసిన ప్రవేశాలు

వెల్దండ: మండలంలోని గుండాల ఏకలవ్య ఆదర్శ పాఠశాలల్లో మొదటి ఫేజ్ కింద 6వ తరగతి ప్రవేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పర్దీప్‌కుమార్ మాట్లాడుతూ 6వ తరగతిలో ప్రవేశ పరీక్షలకు అర్హత సాధించిన విద్యార్థులను గత నెల 29 నుంచి ఈనెల 9వ తేది వరకు చేర్చుకున్నట్లు వివరించారు. పాఠశాలకు 43 మంది విద్యార్థులకు అనుమతి ఉండడంతో ప్రస్తుతం 30 మంది విద్యార్థులు చేరారని పేర్కొన్నారు. రెండో ఫేజ్ కింద మిగిలన సీట్లు భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల తీరుపై అసహనం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో రోగులకు సరైన వైద్యం చేయడం లేదని బీజేపీ నాయకుడు భరత్‌ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం జనరల్ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. వంగూరు మండలం తిప్పారెడ్డి పల్లికి చెందిన లక్ష్మమ్మ రెండు రోజుల కిందట వైద్యం కోసం జనరల్ ఆస్పత్రిలో చేరగా ఆమెకు సరైన వైద్యం చేయడం లేదని వాపోయారు. వైద్యుల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు.

చిన్నారిని శిశువిహార్‌కు తరలింపు

నాగర్‌కర్నూల్ క్రైం: మతిస్థిమితంలేని మహిళకు జన్మించిన చిన్నారిని మహబూబ్‌నగర్ శిశువిహార్‌కు తరలించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ మతిస్థిమితంలేని మహిళ గురువారం జనరల్ ఆస్పత్రిలో ఆడశిశువుకు జన్మినిచ్చింది. మతిస్థిమితంలేని మహిళకు చిన్నారిని పోషించే పరిస్థితి లేకపోవడంతో విషయం బాలల సంరక్షణ అధికారులకు తెలియడంతో శుక్రవారం ఆడ శిశువును శిశువిహార్‌కు తరలించినట్లు జిల్లా బాలలసంరక్షణ అధికారి శ్రీశైలం తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

వెల్దండ: మండలంలోని రాఘయపల్లి గ్రామానికి చెందిన రాయకంటి గిరికి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.60 వేల చెక్కు మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. పుట్ట రాంరెడ్డి, అనిల్‌కుమార్‌లు ఉన్నారు.